# CHILD DEVELOPMENT AND PEDAGOGY

1. తన విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలనుకున్న ఉపాధ్యాయుడు, విద్యార్థులు ఆడుతున్న ఆటలో తాను ఒక ఆటగాడిగా పాల్గొన్నాడు. ఈ పరిశీలనా రకం

1) సంచరిత పరిశీలన  2) సాధారణ పరిశీలన

3) అసంచరిత పరిశీలన  4) స్థూల పరిశీలన

2. క్రింది వాటిలో సరియైన ప్రవచనం

1) వికాసం స్వల్పకాలిక ప్రక్రియ  2) వికాసంలో వైయక్తిక భేదాలుండవు

3) వికాసం అన్ని అభివృద్ధి దశల్లో ఒకే విధంగా ఉండదు

4) వికాసాన్ని ప్రాగుక్తీకరించలేము

3. భాషా వికాస దశల వరుస క్రమంలో మూడవ దశ

1) ముద్దు మాటల దశ  2) ప్రాగ్భాషా దశ

3) భాషావగాహన దశ  4) శబ్దానుకరణ దశ

4. దమనం చేయబడిన అచేతనంలోని భావాలను వెలికి తీయడానికి సిగ్మండ్ ఫ్రాయిడ్ చే చెప్పబడని టెక్నిక్

1) స్వేచ్ఛా సంసర్గం 2) సమగ్రాకృతి 3) స్వప్నవిశ్లేషణ 4) సమ్మోహనం

5. వ్యక్తి వికాసం పై అనువంశికత ప్రభావాన్ని సమర్థించే అధ్యయనం

1) పియర్‌సన్ - డార్విన్ కుటుంబం 2) ఫ్రీమన్ - మిల్డ్రెడ్ రూత్

3) స్కోడాక్ - పెంపుడు శిశువులు 4) గోర్డన్ - జిప్సి పిల్లలు

6. పిల్లలు వారి స్నేహితులతో జరిపే మొదటి సాంఘిక కృత్యంగా చెప్పబడే క్రీడారకం

1) ఏకాంతర క్రీడ  2) సమాంతర క్రీడ

3) సహకార క్రీడ  4) దౌర్జన్య క్రీడ

7. సహజాతాలు వాటి ఉద్వేగాలకు సంబంధించిన సరియైన జత

1) మాతృపితృ ప్రవృత్తి - కోపం  2) కుతూహలం - భయం

3) నవ్వు - ఉత్సాహం  4) నిర్మాణం - జుగుప్స

8. పియాజే సంజ్ఞానాత్మక వికాస దశల్లో అవిపర్యాత్మక భావనాలోపం ఈ దశకు సంబంధించినది.

1) ఇంద్రియ చాలక దశ  2) పూర్వ ప్రచాలక దశ

3) మూర్త ప్రచాలక దశ  4) అమూర్త ప్రచాలక దశ

9. వ్యక్తి యొక్క భవిష్యత్తు సాధనను సూచించే ప్రస్తుత నిష్పాదన

1) అభిరుచి  2) సహజ సామర్థ్యం 3) వైఖరి  4) నిష్పాదన

10. 'శిక్షలు తప్పించుకోవడానికి విధేయతా' దశ క్రింది కోల్‌బర్గ్ నైతిక వికాస స్థాయికి చెందును

1) పూర్వనైతిక లేదా పూర్వ సంప్రదాయ స్థాయి

2) సంప్రదాయ నైతిక స్థాయి

3) స్వీయ అమోద నైతిక లేక ఉత్తర సంప్రదాయ స్థాయి

4) సహజ నైతిక స్థాయి

11. పిల్లవానికి వ్యాసరచన పోటీలో పాల్గొనాలని ఉన్నప్పటికీ సరిగా రాయలేనని, బహుమతి రాదని భయపడి పాల్గొనకపోవడంలోని రక్షక తంత్రం

1) ప్రతిగమనం  2) తాదాత్మీకరణం

3) ప్రక్షేపణం  4) ఉపసంహరణ

12. ప్రమీలకు ప్రభుత్వ రెసిడెన్సియల్ కళాశాలలో సీటు వచ్చింది ఆ కళాశాల అంటే ఆమెకు యిష్టం. కానీ హాస్టల్‌లో వుండడమంటే ఆమెకు అయిష్టం. ఈ సంఘర్షణ

1) ఉపగమ - ఉపగమ  2) ఉపగమ - పరిహార

3) పరిహార - పరిహార  4)ద్విఉపగమ - పరిహార

13. క్రింది వానిలో గౌణ అవసరం

1) ఆహారం  2) గుర్తింపు  3) నిద్ర  4) నీరు

14. సంసిద్ధతానియమం, అభ్యాసనియమం, ఫలిత నియమాలు క్రింది సిద్ధాంతం యొక్క ఫలితం

1) అంతర్‌దృష్టి అభ్యసన సిద్ధాంతం 2) యత్న -దోష అభ్యసన సిద్ధాంతం

3) శాస్త్రీయ నిబంధన సిద్ధాంతం  4) కార్యసాధక నిబంధన సిద్ధాంతం

15. ఇతరుల నుండి ఏమి ఆశించకుండా,స్వీయ ప్రమాణాలను పొందడానికి ఉద్దేశింపబడ్డ పునర్బలన రకం

1) ప్రత్యక్ష పునర్బలనం  2)పరోక్ష పునర్బలనం

3) స్వీయ పునర్బలనం  4) రుణాత్మక పునర్బలనం

16. ఈ స్మృతి రకంలో విషయం ఎక్కువ కాలం గుర్తుంచుకోవడం జరుగుతుంది?

1) బట్టీస్మృతి  2) స్వల్పకాలిక స్మృతి

3) నిష్క్రియాత్మక స్మృతి  4) క్రియాత్మక స్మృతి

17. ఇప్పుడు చూస్తున్న పరిస్థితి ముందెన్నడూ చూడకపోయినా చూసినట్లుగా అనుభూతి కలగడాన్ని యిలా పిలుస్తారు?

1) జైగార్నిక్ ప్రభావం  2) హాలో ప్రభావం

3) డెజావూ  4) గెస్టాల్ట్ ప్రభావం

18. క్రింది వానిలో స్మృతిని పెంచేది

1) దమనం  2) అనుపయోగం 3) అవరోధం 4) ప్రేరణ

19. 'విదేశీ భాషను సరిగా ఉచ్చరించడం నేర్చుకోవడంలో మాతృభాష ప్రభావాన్ని' అభ్యసన బదలాయింపు దృష్ట్యా క్రింది రకంగా చెప్పవచ్చు

1) అనుకూల బదలాయింపు  2) ప్రతికూల బదలాయింపు

3) ద్విపార్శ్వ బదలాయింపు  4) శూన్య బదలాయింపు

20. శాస్త్రీయ నిబంధనంలో గంట కొట్టినపుడు లాలాజలం స్రవించడమనే నిబంధిత ప్రతిస్పందన క్రమంగా మాయమవ్వడం

1) పునర్బలనం  2) అయత్నసిద్ధ స్వాస్థ్యం

3) సామాన్యీకరణం  4) విరమణము

21. విద్యార్థులలో మానసిక అనారోగ్యానికి కారణం

1) ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం

2) శక్తికి మించిన అభ్యసన కార్యక్రమాలు

3) నమ్యతగల పరీక్షా విధానం

4) విద్యార్థుల ఆరోగ్యకర అలవాట్లు

LIVEWORKSHEETS